క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కొల్లిపర: స్థానిక సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల నరికి వేత పనుల నిమిత్తం శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని మండల విద్యుత్ శాఖా ఏఈ ప్రదీప్‌కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లిపర, అత్తోట, చివలూరు. దావులూరు. తూములూరు, హనుమాన్‌పాలెం, పిడపర్రు ఆయా గ్రామాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

నేడు తెనాలిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

తెనాలిటౌన్: పట్టణంలోని అన్ని సబ్ స్టేషన్‌ల పరిధిలో మరమ్మతులు, లైనలకు అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలు తొలగించే పనులు జరుగుతున్న కారణంగా పట్టణ, రూరల్ ప్రాంతాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్‌శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బోరుగడ్డ ఆశోక్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటలో తెలిపారు.

వైభవంగా అమ్మవారికి అభిషేకాలు




తెనాలిటౌన్: శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం సత్రం కమిటీ జనలర్ బాడీ సమావేశంలో విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ మున్సిపల్ మాజీ చైర్మన్ పెండేల వెంకట్రావు శుక్రవారం దేవస్థానంలో అమ్మవారికి అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో బచ్చు సాంబశివరావు, తాతా శ్రీనివాసరావు, కె.హరికిషోర్, గుండా పిచ్చయ్య, పెండేల సుబ్బారావు, ఎస్.వెంకటప్పయ్య, గుర్రం భాస్కర్, పెండేల చంద్రశేఖర్, ఎన్.సుబ్బారావు, డి.అనంతమోహన్, నాగ కిషోర్, మాలేపాటి రమణ, ఎం.కోటేశ్వర రావు, కూరపాటి రవికుమార్, మద్ది మల్లిఖార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు



తెనాలి: పట్టణ చినరావూరులోని శ్రీబాలాత్రి పురసుందరీ సమేత శ్రీసోమేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం శ్రీహనుమాన్ అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో శ్రీఅయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వరుసగా 13వ సంవత్సరం జరిపిన వేడుకల్లో భాగంగా తొలుత అయ్యప్పస్వామికి గురుస్వామి గోలి సుందర్ రావు ప్రత్యేక పూజలు చేశారు. శ్రీహనుమాన్ అయ్యప్ప భక్తబృందం కమిటీ సభ్యులు నాగిశెట్టి నరసింహారావు. సనగోని బుచ్చయ్య. పి.పాపారావు, సోదరులు, అక్కల గోపీకృష్ణ. అప్పికట్ల వినయ్ కుమార్. సోమరౌతు మధు బాబు, పెసర్లంక శీనుస్వామి. నీలా శరత్ బాబుస్వామి. స్థానికులు పాల్గొన్నారు.

కొల్లిపరలో భారత కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవం



కొల్లిపర: 1936లో ఏర్పడిన అఖిలభారత కిసాన్ సభ నాడు భారత స్వాతంత్ర్యం కోసం, జమీందారీ విధానం రద్దు కోసం పోరాడిందని నేడు పంటల మద్దతు ధరలు అమలు గ్యారెంటీ కోసం, రైతుల రుణాలు రద్దు కోసం తిరిగి పోరాడాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మొలక శివసాంబిరెడ్డి తెలిపారు. అఖిల బారత కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం దావులూరు లైబ్రరీ సెంటర్లో రైతు సంఘం జెండాను ఆయన ఆవిష్కరించి ఘనంగా భారత కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో వెలుగు ముక్కంటి, వేణు బాబు, రవికుమార్, నాగరాజు, శేఖర్ జీవ రత్నము తదితరులు పాల్గొన్నారు.

బీరువా బహూకరణ

నిజాంపట్నం: నిజాంపట్నం మండల విద్యావనరుల కేంద్రంకు ఉపాధ్యాయులు శుక్రవారం బీరువాను బహూకరించారు. గుండుబోయిన సావిత్రమ్మ, సత్యనారాయణల జ్ఞాపకార్థం ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారి కుమార్తె, అల్లుడు రాజ్యలక్ష్మి-కిరణ్‌లు బీరువాను మండల విద్యాశాఖ అధికారి శేషుగోపాలంకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు ఎంఈవో శేషుగోపాలం అభినందనలు తెలిపారు.

మజ్జిగ పంపిణీ

రేపల్లె రూరల్: ఎల్ఐసీ కార్యాలయ ఆవరణలో పట్టణ ఆదర్శ వేదిక ఆధ్వర్యంలో గుంటి సాంబశివరావు ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్ ఉమామహేశ్వరరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు, కార్యాలయ సిబ్బందికి మజ్జిగను పంపిణీ చేశారు.

పూలే జీవితాన్ని నేటితరం అధ్యయనం చేయాలి



జ్యోతిరావుపూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ రాధిక, కమిషనర్



నివాళులర్పిస్తున్న ఐక్యవేదిక నాయకులు



పుష్పాంజలి సమర్పించిన సంజనా సింహ

జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి: సామాజిక తత్వవేత్త, సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం, సామాజిక దురన్యాయాలకు వ్యతిరేకంగా చేసిన పోరాటం, సాధించిన విజయాలు నేటితరం అధ్యయనం చేయాల్సిన ఆవశ్యకత ఉందని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. స్థానిక గంగానమ్మపేటలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి పూలే విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. సమాజంలో ఒకనాడు విశృంఖలంగా కొనసాగిన అస్పృశ్యత, కులవివక్ష, అవిద్యకు వ్యతిరేకంగా జ్యోతిరావు పూలే పోరాటం చేశారని సోదాహరణంగా చెప్పారు. సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించి, ఎన్నో సంస్కరణలను దారిదీపంగా నిలిచారని చెప్పారు. జ్యోతిరావు పూలే భార్య సావిత్రిబాయి పూలే బాలికా విద్యకోసం దేశంలోనే తొలి పాఠశాలను ఆరంభించారని, ఆ విధంగా అందరికీ చదువును అందుబాటులోకి తెచ్చేందుకు ఆ రోజుల్లోనే కృషిచేశారని వివరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తాను స్వయంగా చదువుకుంటూ బాలికలు, మహిళల కోసం పాఠశాలను నిర్వహించిన ఉపాధ్యాయినిగా చెప్పారు. పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుబోయిన శ్రీనివాసరావు, కౌన్సిలర్లు ఆవుల కోటయ్య, తోట రఘురామ్, మల్లెబోయిన రాము, వీర్లపాటి విజయలక్ష్మి, గొడవర్తి హరే రామ్, ప్రసాదం సురేష్, కాళిదాస్ సత్యం, దొడ్డక సాంబశివరావు, కుర్రా శ్రీను, కావేటి నిర్మల, కొడాలి క్రాంతి, కోలా వాసు, రెహమాన్, తాడిబోయిన రమేష్, కుర్రా జస్వంత్ ఆర్ కిషోర్, మన్నవ ప్రభాకర్, జాకీర, అక్కిదాస్ కిరణ్, బాజీ, చింకా సురేష్, ధర్మకోటి మల్లి తదితరులు పాల్గొన్నారు.



పుష్పాంజలి ఘటించిన శివకుమార్, పార్టీ నేతలు



కొల్లిపరలో నివాళులర్పిస్తున్న డీఎల్‌పీవో స్వరూపరాణి, ఎంపీపీ, ఎంపీడీవో

సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ..

తెనాలి: మహాత్మ జ్యోతిరావు పూలే తన జీవితంలో అనుసరించిన ఆదర్శాలను నేటితరం అనుసరించాలని తెనాలి సబ్‌కలెక్టర్ వి.సంజనా సింహ అన్నారు. ప్రముఖ సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని శుక్రవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి సబ్‌కలెక్టర్ సంజనా సింహ, కార్యాలయ అధికారులు, సిబ్బంది పుష్పాంజలి ఘటించారు. ఆయన జీవితవిశేషాలను స్మరించుకున్నారు. సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ మహారాష్ట్రలో జన్మించిన పూలే అనాటి సామాజిక దురన్యాయాలకు వ్యతిరేకంగా పెద్ద యుద్ధమే చేసినట్టు చెప్పారు. సత్యశోధక సమాజ్‌ను స్థాపించి నాటి అణచివేత, అస్పృశ్యత వంటి దురాచారాలను రూపుమాపేందుకు జీవితకాలం శ్రమించినట్టు తెలిపారు. భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి బాలికా విద్యకోసం దేశంలోనే తొలి పాఠశాలను నిర్వహించారని చెప్పారు. అన్ని కులాల వారి అవసరాలకు తగినట్టుగా కొలను కూడా నిర్మించారని అన్నారు. అలాంటి మహానుభావుడిని స్మరించుకోవటం, ఆయన ఆదర్శాలను పాటించటం అవసరమన్నారు. సబ్‌కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి జి.శ్రీధర్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

ఐక్యవేదిక కార్యాలయంలో..

తెనాలిటౌన్: బలహీనవర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావుపూలే సేవలు చిరస్మరణీయమని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ఐక్యవేదిక అధ్యక్షుడు అక్కిదాసు కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఐక్య వేదిక కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావుపూలే 198వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఐక్య వేదిక అధ్యక్షుడు అక్కిదాసు కిరణ్‌కుమార్ జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సామాజికతత్వవేత్త, భారత జాతిపిత చదువుల తండ్రిగా బలహీన వర్గాల్లో ఆత్మస్థైర్యం నుంచి వారి గౌరవానికి ప్రతీకగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో యాతాటి అనిల్, జేసు బాబు, కె.శశి, కుర్రా జశ్వంత్, బి.నాని, ఉన్నవ సల్మాన్, పెరికల అరుణ్, బడుగు రమేష్, కసుకుర్తి నాగమల్లేశ్వరరావు, జిడుగు ప్రసంగి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో ..

తెనాలిఅర్బన్: మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా అందరూ పనిచేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక సూచించారు. పూలే జయంతిని పురస్కరించుకుని శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని గుర్తు చేశారు. మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న మాట్లాడుతూ సమాజంలోని కుల, అంటరానితనాన్ని రూపుమాపడానికి ఆయన చేసిన ప్రయత్నం మరువరానిదన్నారు. విద్యా ద్వారా సమాజంలో మార్పు తీసుకురావచ్చని భావించి ఆ దిశగా అడుగులు వేశారన్నారు. మహిళా విద్యకు అధిక ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ఆయనను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు యాతాటి అనిల్, తోట రఘురామ్, ఆవుల కోటయ్య, కో-ఆప్షన్ సభ్యుడు బచ్చనబోయిన శ్రీనివాసరావు, ఆరోగ్యాధికారిణి డాక్టర్ కె.హెలెన్ నిర్మల, ఎంఈ శ్రీనివాసరావు, ఆర్‌వో రాంప్రసాద్, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో...

తెనాలి: ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం, తెనాలి నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. అంటరానితనాన్ని నిర్మూలించి మహిళా విద్యకు మార్గదర్శిగా నిలిచిన పూలే బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతిగా సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు జొన్నాదుల వెంకటేశ్వర రావు (జేవీఆర్) అన్నారు. సంఘం పట్టణ అధ్యక్షుడు కుర్రా శ్రీను, బీసీ నేతలు జొన్నాదుల రాహుల్, కడలి సాయి, జొన్నాదుల రమేష్, జొన్నాదుల మురళి, నారాయణ, శివరామకృష్ణ, గోపి తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్‌లో...

తెనాలిరూరల్: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం మహాత్మా జ్యోతిరావ్ పూలే ఎంతో కృషి చేశారని తెనాలి బార్ అసోసియేషన్ కార్యదర్శి హరిదాసు గౌరీశంకర్ చెప్పారు. పూలే జయంతిని పురస్కరించుకుని స్థానిక కోర్టుల ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ హాలులో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గౌరీశంకర్ మాట్లాడుతూ స్త్రీ విద్యా వ్యాప్తి, వితంతువులకు పునర్వివాహాలు, కుల రహిత సమాజం కోసం ఆయన పాటు పడ్డారని తెలిపారు. తన భార్య సావిత్రి బాయిని చదివించి, దేశంలోనే ప్రథమ ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దిన ఘనత పూలేకు దక్కుతుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఇందుపల్లి రాజారాం, ఎస్‌వీ నాగమహేష్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అన్నం పినారావు, సింగల రామ్మోహన్‌రావు, నరాలశెట్టి సురేష్, జొన్నాదుల వెంకటేశ్వరరావు, కామినేని చిన్న, విజయ్ కుమార్, జిఎస్ఆర్ శేఖర్, కనపర్తి అబ్రహంలింకన్, సోలా శంకర్, మధిర సురేష్, నాగభూషణం, అన్నం రవి తదితరులు పాల్గొన్నారు.

కొల్లిపరలో....

కొల్లిపర: మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్ర పటానికి డిఎల్‌పీఓ వి.స్వరూపరాణి, ఎంపీపీ భీమవరపు పద్మావతి, ఎంపీడీవో వి.విజయలక్ష్మి పూల మాలలు వేసి నివాళులర్పించారు.



పూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న బీసీ సంక్షేమ సంఘం



పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న న్యాయవాదులు

ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోండి



సంప్రదాయ దుస్తులతో విద్యార్థినులు

నాసా మాజీ సైంటిస్ట్ డాక్టర్ చందు సాంబశివరావు

తెనాలిఅర్బన్: ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని వాటిని సాధించే దిశగా ప్రయత్నం చేయాలని నాసా మాజీ సైంటిస్ట్ డాక్టర్ చందు సాంబశివరావు పేర్కొన్నారు. ఎస్‌వీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ఫెర్‌వెల్ సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తారని, వారి కష్టాలకు అనుగుణంగా విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. నేడు పోటీ ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానానికి మంచి డిమాండ్ ఉందన్నారు. దానిని అభివృద్ధి చేసుకునే విధంగా కృషి చేయాలన్నారు. కళాశాల కరస్పాండెంట్ నన్నపనేని సుధాకర్ మాట్లాడుతూ డాక్టర్ చందు సాంబశివరావు తమ కళాశాల పూర్వ విద్యార్థి అని చెప్పారు. ఆయన కష్టపడి చదువుకుని ఉన్నత స్థితికి చేరుకున్నారని గుర్తు చేశారు. అనంతరం సాంబశివరావును సన్మానించారు. అలాగే విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వీవీఎస్ అజయ్, అధ్యాపకులు లిల్లీ, శ్రీధర్, నాగార్జున, స్వాతి, అరుణ పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సైంటిస్ట్ డాక్టర్ సాంబశివరావు

కాల్వలను ప్రతి రోజూ బాగు చేయండి

మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న

తెనాలిఅర్బన్: పట్టణంలోని మురుగు కాల్వలను ప్రతిరోజు శుభ్రం చేయాలని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న ఆదేశించారు. 5,6 వార్డులలో శుక్రవారం ఆయన పర్యటించారు. వార్డులో జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల వ్యాప్తి నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆయన వెంట పలువురు మున్సిపల్, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.



కాల్వలను పరిశీలిస్తున్న కమిషనర్ శేషన్న

బసవ పున్నారెడ్డి మృతి తీరనిది

పాఠశాల అభివృద్ధిలో ఆయన పాత్ర అజరామరమంటూ కొనియాడిన గ్రామస్తులు

తూములూరు(కొల్లిపర): తూములూరు గ్రామంలోని జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఎంతగానో సహాయ సహకారాలు అందించిన దావులూరు గ్రామం నాగరాజు పాలెం చెందిన జొన్నల బసవపున్నారెడ్డి గురువారం అకాల మృతి చెందారు. దీంతో శుక్రవారం హైస్కూల్‌లో ఆయన చిత్రపటానికి ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, మాజీ ఉపసర్పంచ్ మర్రెడ్డి బ్రహ్మారెడ్డి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ 1983-84 లో తొలిసారిగా తూములూరు గ్రామంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నిర్మించారు. దీంతో బసవపున్నారెడ్డి తనతో పాటు దావులూరు, తూములూరుకి చెందిన సుమారు 22 మంది విద్యార్థులు కొల్లిపర హైస్కూల్‌లో పదొవ తరగతి చదవబోతున్న సమయంలో వారి అందరినీ హైస్కూల్ కు వచ్చేలా కృషి చేసి అదే సవత్సరం లో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలో అధిక శాతం మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు. అప్పటి నుండి ఈ నాటి వరకు పాఠశాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందించిన ఏకైక వ్యక్తి అని కొనియాడారు.

వక్ఫ్ సవరణ చట్టంపై ఎగసిన నిరసన

- తెనాలిలో ముస్లింల మహాధర్నా
- జాతీయజెండాలు, నల్లజెండాలతో పాల్గొన్న ముస్లింలు


తెనాలి: వక్ఫ్ సవరణ చట్టం-2025కు వ్యతిరేకంగా ముస్లింలు భారీ సంఖ్యలో మహాధర్నా నిర్వహించారు. జాతీయ జెండాలు, నల్ల జెండాలను ధరించి వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. శుక్రవారం మధ్యాహ్నం జుమ్మ నమాజ్ ముగిసిన అనంతరం మజ్‌లిసుల్-ఉలమా వల్‌అయిమ్మ, జమాయతే-ఉలమా హింద్, తెనాలి ఆధ్వర్యంలో స్థానిక శివాజీచౌక్‌లో గల జామియా మసీదు ఎదటు మహాధర్నాను జరిపారు. కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టం-2025 రాజ్యాంగానికి ముస్లిం మైనారిటీల ప్రాథమిక హక్కులకు విరుద్ధమని ఆయా సంఘాల నేతలు స్పష్టం చేశారు. వక్ఫ్ భూములను, ఆస్తులను కేంద్రప్రభుత్వం తమ అధీనంలోకితీసుకునే దురుద్దేశం చట్టంవెనుక దాగివుందన్నారు. వక్ఫ్ ఆస్తులపై ప్రభుత్వ జోక్యం రాజ్యాగానికి విరుద్ధమని, వెంటనే రద్దుచేయాలని కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మజ్‌లిసుల్-ఉలమా వల్‌అయిమ్మ, తెనాలి అధ్యక్షుడు ముఫ్తీ హైదర్ అలి, జమాయతే ఉలమా హింద్ అధ్యక్షుడు ముఫ్తీ అలావుద్దీన్, ముఫ్తీ రియాజ్, ముఫ్తీ ఉస్మాన్, హాఫిజ్ జుబేర్, హాఫీజ్ ఇమ్రాన్, షబ్బీర్ అన్సారీ, ముస్లిం మత పెద్దలు, అన్ని రాజకీయపార్టీలకు చెందిన ముస్లిం మైనారిటీ నాయకులు, మసీదు ముతవల్లీలు పాల్గొన్నారు.



మహాధర్నాలో పాల్గొన్న ముస్లింలు

చలివేంద్రాలు ఏర్పాటు

తెనాలిఅర్బన్: ప్రజల దాహార్తిని తీర్చేందుకు తెనాలి పట్టణంలోని ప్రధాన కూడలిలో చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక పేర్కొన్నారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో శివాజీ చౌక్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ బండి శేషన్న మాట్లాడుతూ వేసవిలో ప్రతి సంవత్సరం పట్టణంలోని 12 ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి రోజు రక్షిత మంచినీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. వేసవి ముగిసే వరకు చలివేంద్రాలు కొనసాగుతాయన్నారు. అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు తోట రఘురామ్, గొడవర్తి శ్రీసాయి హరేరామ్, ఇన్‌ఛార్జి ఎంఈ శ్రీనివాసరావు, డీఈ శ్రీనివాసులు, ఏఈ సూరి బాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు తాడిబోయిన రమేష్ పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ రాధిక, కమిషనర్ శేషన్న

రామమందిరాన్ని కూల్చొద్దంటూ మహిళల నిరసన

రేపల్లె రూరల్: గుడిని కూల్చొద్దంటూ పట్టణంలోని 10వ వార్డులో మహిళలు నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలోని ఓపెన్ థియేటర్ వెనుకవైపు రచ్చబండపై ఇటీవల వార్డు వాసులు సీతారాముల విగ్రహాల ఏర్పాటుకు చిన్నపాటి మందిరాన్ని నిర్మించి అందులో విగ్రహాలను నెలకొల్పుకున్నారు. అయితే మున్సిపాలిటీ స్థలంలో అనుమతులు లేకుండా ఎటువంటి కట్టడాలు నిర్మించరాదంటూ అధికారులు పోలీసుల సహకారంతో శుక్రవారం మందిరాన్ని పడగొట్టేందుకు అక్కడికి చేరుకున్నారు. దీంతో కాలనీ వాసులు అధికారులను అడ్డుకుని మందిరం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.

ఘనంగా హరిహర సుతునికి పూజలు

నగరం: స్వామియే.. అయ్యప్పో.. అంటూ అయ్యప్ప నామస్మరణతో నగరంలో శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవస్థాన ప్రాంగణం మార్మోగింది. హరిహర సుతుని జన్మదిన వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామికి ప్రత్యేక అభిషేకాలను గురుస్వాములు కనుల పండువగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విశేష పూజలు చేశారు. పడిపూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం విఘ్నేశ్వరుడు, కుమారస్వామి, అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహాలకు నగరం పురవీధులలో గ్రామోత్సవం చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పద్యాల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

